నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT
ములుగు
జయశంకర్ భూపాలపల్లి
శుక్రవారం 6 అక్టోబర్ 2023
FRIDAY, OCTOBER 6, 2023
MULUGU
JAYASHANKAR BHUPALPALLY




ఖిలావరంగల్ వాకింగ్ గ్రౌండ్‌లో సభా వేదికను పరిశీలిస్తున్న మంత్రి దయాకర్‌రావు, ఎమ్మెల్యే నరేందర్



హనుమకొండలోని హయగ్రీవాచారి మైదానంలో సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, కుడా చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్ తదితరులు

# ఓరుగల్లులో నేడు ప్రగతి పండుగ

## మంత్రి కేటీఆర్‌తో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం

## గ్రేటర్‌లో ఇప్పటికే సకల వసతులు . మరో రూ.వెయ్యికోట్లతో అభివృద్ధి పనులు

- దూపకుంటలో డబుల్ బెడ్‌రూం ఇండ్లు, మడికొండలో క్వాడ్రెంట్ ఐటీ కంపెనీ ప్రారంభం
- హనుమకొండలో ఐటీటవర్, రూ.100 కోట్లతో నూతన బస్టాండ్‌కు భూమిపూజ
- వరంగల్ పశ్చిమంలో బీఆర్‌ఎస్ బహిరంగ సభ.. 'తూర్పు'లో 'సంక్షేమ సభ'
- ఉదయం నుంచి సాయంత్రం వరకు కార్యక్రమాలు
- రామన్న పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి దయాకర్‌రావు, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం, ఎమ్మెల్యే నరేందర్
- గులాబీమయమైన నగరం

- మధ్య పేజీలో

ఓరుగల్లులో నేడు అభివృద్ధి ప్రదాత.. ఐటీ, పురపాలక శాఖల మంత్రి కేటీఆర్ పర్యటనకు సర్వం సిద్ధమైంది. అమాత్యుడు రామన్న చేతులమీదుగా రూ.వెయ్యికోట్లతో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకు స్థాపనలను శుక్రవారం పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు అధికారయంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. హనుమకొండలో ఐటీ టవర్, రూ. 100 కోట్లతో కొత్త బస్‌స్టేషన్‌కు భూమిపూజ చేయ డంతో పాటు మడికొండలో క్వాడ్రెంట్ ఐటీ కంపెనీ, స్మార్ట్ సిటీ పనులు, డిజిటల్ లైబ్రరీ, తూర్పు నియోజవకర్గంలోని దూపకుంటలో డబుల్ బెడ్‌రూం ఇండ్లను మంత్రి కేటీఆర్ ప్రారంభిస్తారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ బహిరంగ సభ, తూర్పు నియోజకవర్గంలో వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారులతో సభలో పాల్గొంటారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇబ్బ డి ముబ్బ డిగా ప్రగతి కార్యక్రమాలు ఉండగా ఆయాచోట్ల ఏర్పాట్లను మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, సీపీ ఏవీ రంగనాథ్ గురువారం పరిశీలించారు.

- వరంగల్, అక్టోబర్ 5 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) / వరంగల్, (నమస్తే తెలంగాణ)



నగరంలో మంత్రి కేటీఆర్‌కు స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసిన కటౌట్లు, ఫ్లెక్సీలు





వరంగల్‌లోని దూపకుంటలో ప్రారంభానికి ముస్తాబైన డబుల్ బెడ్‌రూం ఇండ్లు

# తెలంగాణ పల్లెలు ప్రగతి దీపాలు



మొట్లపల్లిలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

- స్వరాష్ట్రంలో అభివృద్ధి పరుగులు
- అన్ని వర్గాలకూ సంక్షేమ పథకాలు
- ఓర్వలేకే ప్రతిపక్షాల ఆరోపణలు
- కుల వృత్తులను ఆదుకున్న సీఎం కేసీఆర్
- ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి
- మొగుళ్లపల్లి, చిట్యాల మండలాల్లో సుడిగాలి పర్యటన
- పలు ప్రారంభోత్సవాలు, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- ఆడబిడ్డలకు బతుకమ్మ చీరెల పంపిణీ

8

# వచ్చేది బీఆర్‌ఎస్ సర్కారే

- ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే గుడిసెలు లేని మంథనిని చేస్తాం
- ఇంటింటికీ పథకాలు చేరవేస్తూ, ట్రస్టు ద్వారా మరింత సేవ చేస్తా
- కాంగ్రెస్ అంటేనే స్కాంగ్రెస్
- ఇందిరమ్మ ఇండ్ల పేరిట భారీ అవినీతి చేసింది
- జడ్పీ చైర్మన్, మంథని బీఆర్‌ఎస్ అభ్యర్థి మధూకర్

2



ప్రజా ఆశీర్వాద యాత్ర ముగింపు సభలో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్